## మర్యాదపూర్వక కలయిక

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21,ప్రభాతవార్త**



రాష్ట్ర పర్యటనకు వచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కృష్ణా జిల్లా పొన్నవరం గ్రామంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు,పొగాకుబోర్డు మాజీ సభ్యులు వెలగా వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అత్తోట సుబ్బారావు, నల్లూరి రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గురించి వారు ప్రస్తావించడం జరిగింది.

## మెగాస్టార్ ఫ్యాన్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే బాలినేని

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21,ప్రభాతవార్త**





మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి జన్మ దినం సందర్భంగా మెగా స్టార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో పివిఆర్ ఉన్నల పాఠశాల మైదానంలో మెగా వైద్య శిబిరం,రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి విచ్చేసిన వారికి కిమ్స్ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెగాస్టార్ అభిమానులతో పాటు కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మెగాస్టార్ పుట్టినరోజున మెగా ఫ్యాన్స్ దుంబు,బుజ్జి, పిచ్చయ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, బాలినేని ప్రణీత్‌రెడ్డి,కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ,సూపర్‌బజార్ ఛైర్మన్ తాతా బదరీ,మాజీ ఎఎంసి ఛైర్మన్ ఐనాబత్తిన ఘనశ్యామ్,వైసిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమం టిడిపితోనే - దామచర్ల స్పష్టీకరణ

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21,ప్రభాతవార్త**



మైనారిటీల సంక్షేమం టిడిపితోనే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. నగరంలోని 4వ డివిజన్‌లో ముస్లిం మైనారిటీ యువకులు వైసిపి నుండి టిడిపిలో చేరిన సందర్భంగా ఎన్‌టిఆర్ భవన్‌లో వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ టిడిపి హయాంలో అమలైన పథకాలను నిలిపివేసి ముస్లింల అభివృద్ధిని అడ్డుకున్నారని,గత మూడేళ్ళుగా ముస్లింల కోసం ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాలు విసిరారు.మైనారిటీ వ్యతిరేక వైసిపికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు కఫీల్‌బాషా,అజిమున్నిసా, నియోజకవర్గ అధ్యక్షులు అన్వర్,నగర అధ్యక్షులు అజీజ్,డివిజన్ అధ్యక్షులు బక్షి తదితరులు పాల్గొన్నారు.

## బద్ధ శత్రుత్వమా..సిండికేట్ స్నేహమా

### - జనసేన రియాజ్ వ్యంగ్యాస్త్రం

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21,ప్రభాతవార్త**



బద్ధ శత్రువులమని పోజు కొడుతూ సిండికేట్‌గానే వ్యాపారాలు చేసుకుంటున్న వైసిపి, టిడిపి నేతల వ్యవహారం నవ్వు తెప్పిస్తోందని జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దశల వారీ మద్య నిషేధం అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మద్యాన్ని ఆదాయ వనరుగానే ఎంచిఏరులై పారిస్తున్నారని,బెల్ట్ షాపులు అశాంతి కలిగిస్తుండగా, నాశిరకం మద్యం పేదల ప్రాణాలను హరించి వేస్తున్నదన్నారు.బార్‌లైసెన్స్‌ల విషయానికి వస్తే చీమకుర్తి,దర్శిలో కోటి రూపాయలకు పైగా వేలం ధర పలకగా ఒంగోలులో మాత్రం పది బార్‌లు వైసిపి వాళ్ళు,5 బార్‌లు టిడిపి వాళ్ళు పంచుకొని రూ.35 లక్షల నుంచి రూ.39 లక్షల వరకే వేలం ధర పలికేలా చేశారని, పరస్పర రాజకీయ విమర్శలు చేసుకునే వైసిపి, టిడిపి నేతలు వ్యాపారాల విషయానికి వచ్చే సరికి ఏకమవుతున్నారని, ధనార్జన ధ్యేయంగా సాగుతున్న వీరి రాజకీయాలను ప్రజలు గమనించాలన్నారు. మద్యం సిండికేట్‌లపై దివంగత వైఎస్ కొరడా ఝులిపించారని, ప్రస్తుతం జగన్‌రెడ్డి ఆరీతిన చర్యలు తీసుకుంటారని ఆశించలేమన్నారు. పార్టీ పక్షాన తాము మాత్రం ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తామన్నారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు,కార్పొరేటర్ మలగా రమేష్ పాల్గొన్నారు.

## మార్కాపురం దోపిడి నియోజకవర్గంగా మారింది

**మార్కాపురం టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



మార్కాపురం నియోజకవర్గం ఒక్క దోపిడి నియోజకవర్గంగా మారిందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలో ఆదివారం సాయంత్రం మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ భూముల్లో అక్రమంగా అన్యాక్రాంతం చేసే గద్దలు వాలాయని, దీనికి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు సహకరిస్తున్నారని సర్వే నెంబరు 206/బిలో ఉన్న 6 ఎకరాల 10 సెంట్ల భూమి విలువ ఇప్పుడు వందకోట్ల పైగానే ఉంటుందని దానిని కోట్లలో లంచం తీసుకొని అధికారులు బడా నాయకులకు కట్టబెడుతున్నారని తక్షణమే ఆ బడా నాయకులు ఎవరో తక్షణమే తేల్చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఒక సర్వే నెంబరుతో అనుమతులు పొంది వేరే నెంబరుతో నిర్మాణాలు చేపడతున్నారని, దీనికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా పర్మిషన్లు ఇస్తున్నారని మున్సిపల్ ఆఫీసులో అవినీతి పతాక స్థాయికి చేరిందని వివరించారు. పట్టనంలో సాధారణ ప్రజలు ఎవరు భూములు ఎప్పుడు అన్యాక్రాంతం అవుతాయో అని భయభ్రాంతులకు గురి అవుతున్నారని తెలియజేశారు. తక్షణమే శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి భూములపై సీబీసీఐబీ ఎంక్వైయిరి వేసి ఎండోమెంట్ భూములు కుంభకోణాన్ని బహిర్గతం చేయాలని పట్టుబడిన అధికారులను తక్షణమే సర్వీసు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు వక్కలగడ్డ మల్లిఖార్జున, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదరి ్శ దూదేకుల మస్తానయ్య, మున్సిపల్ కౌన్సిలర్ యేరువ వెంకటనారాయణరెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ మర్రి కొండలు, మాలపాటి వెంకటరెడ్డి, పటాన్ గులాబ్, మొగల్ షాకీర్, సయ్యద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## శ్రీవారిని దర్శించుకున్న ఎంపి మాగుంట

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆదివారం ఉదయం తిరుపతిలో శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వినాయక చవిత వేడుకలకు నిబంధనలు పాటించాలి

### - జిల్లా ఎస్పీ మలికాగర్గ్

**ఒంగోలు క్రైమ్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



జిల్లాలో ఈనెల 31 నుండి జరిగే వినాయక చవితి వేడుకలకు నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ సూచించారు. వినాయక చవితి వేడుకలను పురష్కరించుకుని పాటించాల్సి న నియమ నిబంధనలు, తీసుకోవాల్సి న ముందస్తు జాగ్రత్తల గురించి ఎస్పీ ఆదివారం తెలియజేశారు. గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్లు/పండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ, నగర పాలక సంస్థ లేదా ప్రైవేటు స్థలాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని, లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నా రు. వీటితో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా విభాగాలు సూచించిన నియమనిబంధనలకు అనుగునంగా పందిళ్ళు/మండపాలు వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పందిళ్ళు/మండపాలు అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వైర్లను, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, ఎలక్ట్రిక్ షార్ట్ సరూ క్యూట్ జరగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్స వం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జనం మార్గం, విగ్రహ నిమజ్జనానికి వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. పందిళ్ళు/మండపాలు వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు-2000 ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలన్నారు. ఉదయం 6గం.ల నుండి రాత్రి 10గం.ల వరకు మాత్రమే వాడాలన్నారు. రాత్రి వేళల్లో మంటపాలు వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలన్నారు. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. రాత్రి సమయాల్లో పందిళ్ల/మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వినాయక పందిళ్ల గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదన్నారు. బ్యానర్లు/ఫ్లెక్సీలు రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదన్నారు. వినాయక చవితి ఉత్స వాల సమయంలో బాణసంచాలను ఉపయోగించరాదన్నారు. ఊరేగింపు సమయంలో పోలీసు వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డీజే తదిరాలకు అనుమతి ఉండదన్నారు. పందిళ్ళ వద్ద, ఊరేగింపు సమయాల్లో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా, మద్యం లేదా, మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్స వ నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఊరేగింపు సమయంలోట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కొరకు తగినంత మంది కమిటీ సభ్యులు, ఉత్స వ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక చవితి పర్వదినం, ఉత్స వాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసిన మంటపాలు, ప్రదేశాలలో భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. గణేష్ ప్రతిమల భద్రతలో భాగంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం అప్రమత్తంగా ఉండే విధంగా కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఆ ప్రదేశాలలో నిద్రించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండే స్వభావం ఉన్న వస్తువులు ప్రతిమల ప్రాంతంలో ఉంచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజే సౌండ్ సిస్టం లేదా రికార్డింగ్ డ్యాన్సులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో, ఆయా ప్రాంతాల్లో కరెంటు సౌకర్యం, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మంటలను ఆర్పే వస్తువులు తదితరాలను సిద్ధం చేసుకునేందుకు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలు ప్రశాతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కనిగిరి పట్టణంలో ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

### - ప్రజలతో మమేకం అవుతాం
### - ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, టీడీపీ పాలకమండలి సభ్యులు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ కనిగిరి మున్సిపాలిటీలోని 3వ సచివాలయ పరిధిలో హరిజనపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి మహిళలను కలుసుకుంటూ వారికి జగనన్న పథకాలు వివరించి అన్ని పథకాల వలన లబ్ది కలుగుతుందా లేదా అని తెలుసుకుంటూ తిరిగారు. హరిజనపాలెంలోని ఎస్సీలు ఎమ్మెల్యేకు పూలదండలు వేసి శాలువాతో సత్కరించి హరిజనపాలెంలోకి సంతోషంగా ఆహ్వానిస్తూ జై జగన్..జై బుర్రా అంటూ నినాదాలు చేశారు. బుర్రా మధుసూదన్‌యాదవ్ అక్క భాగున్నారా, అమ్మ భాగున్నారా అంటూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ తిరిగారు. మౌలిక వసతులు స్థానిక సమస్యలు గురించి అక్కడ మున్సిపల్ అధికారులకు సచివాలయ సిబ్బందితో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని వారికి ఆదేశాలు ఇచ్చారు. హరిజనపాలెంలోని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమకు స్థలం లేదు, ఇల్లు లేదు, ఏ విధమైన పథకాలు గాని, నా భార్యకు గాని ఇవ్వడం లేదు దానివలన జీవనం కష్టంగా ఉందని బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బందిని వెంటనే తగు చర్యలు తీసుకొని వారి సమస్యలను తీర్చాలని ఆదేశించారు. అక్కిదాసరి రాణి అనే మహిళ మీ ద్వారా మమ్మల్ని బ్రతికించండి అని ఎమ్మెల్యేను వేడుకుంది. నా భర్త భాగా చదివి కూడా ఖాళీగా ఉన్నారు. మీ ప్రభుత్వంలో ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయమని కోరగా మీకు పూర్తి స్థాయిలో సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని అన్నారు. కొంత మంది మహిళలు డ్రైనేజీ గురించి మాట్లాడుతూ కొంత భాగం పాడైపోయినందున నీళ్ల ఇండ్ల మీదకు వస్తున్నాయి, వాటిని బాగుచేపించమని ప్రాధేయపడగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. 15వ వార్డు కౌన్సిలర్ మానిక్యరరావు, కోఆప్షన్ సభ్యులు గూడూరి లింకన్, మాజీ కౌన్సిలర్ సదా ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, సానికొమ్ము రంగనాయకులురెడ్డి, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, డాక్టర్ మురళి, కౌన్సిలర్ పులి శాంతి, తమ్మనేని సుజాత, జానీ, నక్కా రామకృష్ణ, షఫీ ఆజాద్, కంటు గురవయ్య, మీరా వలి, లాయర్ బాలనారాయణ, మాజీ ఎంపీటీసీ జిలాని, కౌన్సిలర్ దేవరాజు, మురళి, రామన బోయిన శ్రీనివాసులు, యోగిరెడ్డి ఓబులేష్, డీలర్ అక్కిదాసరి విద్యాధర్, పెన్నా ఏడుకొండలు, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, నాగూర్‌వలి, బాలకృష్ణ, సంధాని తదితరులు పాల్గొన్నారు.



## తుగ్లక్ పాలనను తలపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పనితీరు

### - పరామర్శించే బాధితులను స్వేచ్ఛకూడ రాష్ట్రంలో లేదా
### - నారా లోకేష్ అక్రమ అరెస్టుకు రవికుమార్ ఖండన


**అద్దంకి, ఆగష్టు, 21 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ పనితీరు నాటి తుగ్లక్ పాలనను తలిపిస్తుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అది వారం ఆయన నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా విలేకర్లతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బాధితులను పరామర్శించే స్వేచ్ఛకూడ ప్రతిపక్ష నేతలకు లేకుండా చేసి, నిరంకుశ, రా క్షస, నియంతృత్వ పాలనను జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్నాడని రవికుమార్ అన్నారు. నేటి ఈ ప్రభుత్వా పనితీరు గమనిస్తే బ్రిటిష్ రౌలత్ చట్టం కంటె ఘోరంగా వుందని, టిడిపి నేతల ఆక్రమ ఆరెస్టులు, నిర్భందాలతో ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు మనజాలలేదని ఆయన విమర్శించారు. కక్షసాధింపుకు గురై బాధపడుతున్న టిడిపి నేతలను పరామర్శించే స్వేచ్ఛను కూడ, ఈ ప్రభుత్వం హరిస్తుందని, నారా లోకేష్ పరామర్శకు వెళ్లితే ఆయనను ఆక్రమంగా అరెస్టు చేయడం గమనిస్తే టిడిపి నేతలను చూస్తే జగన్ ప్రభుత్వం ఉలిక్కిపడు తుందని గొట్టిపాటి అన్నారు. అధికారపార్టీ నేతలు ఆక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయోనని, వాటిని కప్పిబుచ్చిపోవడానికి తెలుగుదేశం నేతలను అక్రమంగా అరెస్టు చేసి భయోత్పాతాన్ని వైసిపి ప్రభుత్వం సృష్టించుదని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వ దౌర్జన్యాయలు, దారుణాలు, చూస్తూ భరించాలా, అంటు ఆయన ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్దంగా వున్నారని, ఈ ప్రభుత్వ దుర్మార్గ కక్షసాధింపు, ఆక్రమ అరెస్టులపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వుందని, ఆయన అన్నారు.

## గవర్నర్ దత్తాత్రేయను కలిసిన బొద్దులూరి

**ఒంగోలు, ప్రభాతవార్త**



గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం గుంటూరుకు వచ్చిన సందర్భంగా ఒంగోలు బిజెపి అసెంబ్లీ ఇంచార్జి బొద్దులూరి ఆంజనేయులు మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## భూమిపూజలో పాల్గొన్న శిద్దా సుధీర్

చీమకుర్తి గ్రంధి శ్రీహరికి చెందిన గ్రానైట్‌ఫ్యాక్టరి భూమిపూజ కార్యక్రమంలో యువనేత, పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్ శివరామ్, బొమ్మిశెట్టి కిరణ్ కు మార్, నుక లసు ేం ం ద్ర, హను మంత రావు తది తరు లు పాల్గొన్నారు.



## టీడీపీ ఆధ్వర్యంలో నమస్తే కార్యక్రమం

**మార్కాపురం టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో 14వ వార్డులో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నమస్తే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కలియతిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత 12వ వార్డులో వైసీపీ నాయకులు పసుపుల శ్రీనివాసులు, మద్దెల నాగరంగడు, కొంటిశెట్టి ఆంజనేయులు, మిర్యాల సురేష్(కోటి) తదితరుల ఆధ్వర్యంలో 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని, మార్కాపురం పట్టణంలో వైసీపీ నాయకుల భూ కబ్జాలకు అంతే లేకుండా పోతుందని పట్టణంలో త్వరలోనే టీడీపీలో చేరికలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి పటాన్ ఇబ్రహీం, టీడీపీ నాయకులు మేడిద రంగస్వామి, షేక్ మహ్మాద్, పిన్నిక శివ, అంజన్ సింగ్, షేక్ నూరుల్లా, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, సయ్యద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను

జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియెట్ కనీస విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు(విలేకర్లు)గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

న్యూస్ కంట్రీబ్యూటర్లు కావల్సిన ప్రాంతాలు

- కందుకూరు మున్సిపాలిటీ
- కందుకూరు రూరల్
- చీరాలటౌన్
- చీరాలమునిసిపాలిటి
- జె పంగులూరు
- ఇంకొల్లు
- పర్చూరు
- కారంచేడు
- యద్దనపూడి
- మర్రిపూడి
- తాళ్ళూరు
- గిద్దలూరు రూరల్
- మార్కాపురం మునిసిపాలిటి
- మార్కాపురం రూరల్

ఆసక్తి గల వారు మా కార్యాలయంలో ఈ నెల 25 వతేది (బుధవారం) జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848997051

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

వార్త కార్యాలయం, రామ్‌నగర్ 9వ లైను, ఒంగోలు

## కరుణాకర్ ఆత్మహత్యకు బాధ్యులను వెంటనే శిక్షించాలి

**ఉలవపాడురూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త**
కావలి మున్సిపాలిటీ పరిధిలోని మునునూరులో చెరువులో చేపల పెంపకం ఆధారంగా జీవిస్తున్న దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్యహత్యకు కారుకులైన శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు, వైసీపీ నాయకులుకేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్, మండల సెక్రటరీ సుదర్శ శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షులు తొట్టెంపూడి మాల్యాద్రి, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు, ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు.

## ఐహెచ్ఆర్‌పీ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా మౌలాలి



**వెలిగండ్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త**
భారతీయ మానవ హక్కుల పరిరక్షణ ఐహెచ్ఆర్‌పీ ఫౌండేషన్ గౌరవ చైర్మన్ బి.కేశవరావు ఆదేశాల మేరకు మహిళా చైర్మన్ షేక్ మున్ని, వైస్ చైర్మన్ డి.సిద్దయ్య(సిద్దిక్) కలిసి ఎస్‌కే మౌలాలిని ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## గుండంచర్ల నిర్వాసితుల కాలనీలో ఆలయాలకు భూమి పూజ



**పెద్దారవీడు, ఆగస్టు 21, ప్రభాతవార్త**
వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామమైన గుండంచర్లకు మండలంలోని దేవరాజుగట్టు సమీపంలో కేటాయించిన పునరావాస కాలనీలో ఆదివారం గ్రామస్తులు భూమి పూజ చేశారు ఐదు మంది పూజారులతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వర స్వామి, పోలేరమ్మ, అంకాలమ్మ దేవాలయాలకు భూమి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇండ్ల రజిత, ఉపసర్పంచ్ దేవయ్య, ఇండ్ల రామకృష్ణారెడ్డి, సుబ్బరామిరెడ్డి, రాజయ్య, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎల్లయ్య, రామబ్రహ్మాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండసముద్రం ఆలయానికి శంఖుస్థాపన
## - ఎమ్మెల్యేకి ఘనస్వాగతం



**వలేటివారిపాలెం, ఆగస్టు 21,ప్రభాతవార్త**
మండలంలోని కొండసముద్రంలో ఆదివారం శ్రీ రామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయనకు సర్పంచ్ మన్నం వెంగమ్మరమేష్‌ల ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతించారు.అనంతరం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆలయనిర్మాణానికి వేదమంత్రాల మద్య శంఖుస్థాపన చేశారు. ఈ గ్రామంలో గల పురాతన దేవాలయం శిధిలావస్థలో ఉంది.దీంతో ఈ ఆలయ స్థానంలో సుమారు రూ.90లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మించతలపెట్టారు.ఇందుకు అవసరమైన విధివిదానలు ఖరారు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో బాగంగా ఆదివారం ఆలయనిర్మాణానికి శంఖుస్థాపన కార్య క్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంగమ్మరమేష్, వైసీపీ సీనియర్ నేత మన్నం వెంకటరమేష్, ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు లక్ష్మినరసింహం, పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు,ఇంటూరి హరిబాబు, చంద్రమౌళి, పొడపాటి నరసింహంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు తిమ్మారెడ్డిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

**లింగసముద్రం, ఆగస్టు 21,ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో నేడు సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని సంబంధిత శాఖల రికార్డులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.

## వికలాంగుల సమస్యలపై సమావేశం

**చిన్నగంజాం, ఆగస్టు 21, ప్రభాతవార్త**
చిన్నగంజాం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలోని వికలాంగులందరిని వికలాంగుల సమస్యలపై చిన్నగంజాం మండల వికలాంగుల కమిటీ అధ్యక్షులు సైకం ఏడుకొండలు ఆధ్వర్యంలో కొత్తపాలెం స్కూల్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరా టసమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు ఏ.బాబురావు, చిన్నగంజాం మండల వికలాంగుల కమిటీ అధ్యక్షులు వడ్లమూడి వేణుబాబు సభ్యులు కోటా ఏసుబాబు, నిద్ర వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కులపై బాబురావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీలోని వికలాంగులు పాల్గొన్నారు.



## వివాహాలకు హాజరవుతున్న రాజేష్



**వలేటివారిపాలెం ఆగస్టు 21, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామంలో పెరుగు మాల్యాద్రి,నరసమ్మగార్ల కుమారుని,చుండిలో వీరయ్య మనవరాలు, పెద్దవెంగయ్య కుటుంబంలో జరిగిన వివాహాలకి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ తన సహచరులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం ఆగస్టు 21, ప్రభాతవార్త**
చుండి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కామినేని వీరయ్య మనమరాలు ప్రియ వివాహానికి కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, కందుకూరు టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్‌లు వేరువేరుగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పోకూరులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**వలేటివారిపాలెం ఆగస్టు 21, ప్రభాతవార్త**
మండలంలోని పోకూరులో శ్రీ మాధవస్వామి దేవస్థానంలో ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నిర్వహకులు నవులూరి వరమ్మ ఆహ్వానం మేరకు కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలుశుభ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య



**అద్దంకిరూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త**
రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆదివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో జరిగిన వివిద శుభ కార్యక్రమాల్లోపాల్గొని నూతన వధూ-వరులను , చిన్నారులను ఆశీర్వదించారు.ఇంకొల్లు మండలం గ్రామంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలో కృష్ణచైతన్య పాల్గొంన్నారు.బొప్పూడి మారుతి నగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి కళ్యాణ మండపంలో జరుగుతున్న పంచల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఏలూరి సాంబశివరావు, జడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు , జగదీష్,తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

**దర్శి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



తూర్పుచౌటపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై డి.రామకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. ఆరుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.1530ల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## భూమావారి వివాహ వేడుకలు

**ముండ్లమూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామానికి చెందిన భూమా వెంక కోటిరెడ్డి చిన్నకుమారుడు భూమా రాజారెడ్డి వెడ్స్ అనూషల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను ప్రముఖులు ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో ప్రాజెక్టు ఏఈ భూమా రవీంద్రారెడ్డి, సర్పంచ్ గజ్జల ఆదెమ్మ, మాజీ సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సూరపురెడ్డి ఏడుకొండలు, భూమా ఓబుల్‌రెడ్డి, భూమా రమణారెడ్డి, బేత కోటిరెడ్డి పాల్గొన్నారు.



## రానున్నది ఈ - వాహనయుగమే- ఏడీఎంఎస్ ప్రతినిధి దాస్
### - ఎలక్ట్రికల్ వాహనాల నెట్ వర్క్ వ్యాపారంలో అద్భుత భవిష్యత్తు
### - పుట్టవారిపాలెంలో వినియోగదారుల అవగాహనా సదస్సులో సీనియర్ల హితబోధ

**అద్దంకిరూరల్ ,ఆగస్టు 21 ,ప్రభాతవార్త**
పెట్రోలు, డీజిల్ , బొగ్గు తదితర ఇందనాల వినియోగంతో మానవాళి జీవితాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతున్న నేటి పరిస్థితుల్లో రాన్నునది ఎలక్రికల్ వాహన యుగమేనని ప్రముఖ ఎలక్రి ్టకల్ ద్విచక్రవాహన విక్రయ ప్రతినిధి సీనియర్ వినియోగదారుడైన దాస్ వ్యక్తపరిచారు.సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం లోని వెంకట పద్మసాయి పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల వినియోగం, మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై జరిగిన వినియోగదారుల అవగాహనా సదసు ్సలో ఈ బైక్ ల వినియోగ, విక్రయ సీనియర్లు పాల్గొని నూతన వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో విప్లవాత్మక సాంకేతిక







పరిజ్ఞానం అందుబాటులోకి వసస్తున్న నేటి పరిస్తితులు, ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న వాహనాల వినియోగంతో మాన వాళి మనుగడను కాలుష్యం కోరలు కమ్మి వేస్తున్నాయన్నారు. ఈ నేపద్యంలో రానున్నన రోజుల్లో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ చార్జింగ్ వాహనాల వినియోగం తప్పని సరిగా మారుతుందన్నారు. ఈ పరిస్తితుల్లో పూర్తి భారోసాతో మార్కెట్‌లోకి వాహనాలు విడుదల చేస్తున్న ఏడీఎంఎస్ సంస్థ దేశంలోనే అత్యంత విశ్వతనీయతకు చిరునామాగా మారిందన్నారు. ఈ సంస్థ నూతన వినియోగదారుల కు మరిన్ని సరికొత్త పథకాలతో ఆకర్ి్షంచి సమాజాన్ని కాలుష్యరహిత సమాజంగా తీర్చి దిద్దడంలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. ఇటువంటి తరుణంలో విద్యావంతులు, వివేక వంతులు అయిన స్త్రీ, పురుష బేధాలు లేకుండా ఎలక్రి ్టకల్ ద్విచక్ర వాహనాల వినియోగం, విక్రయంలో కీలక భూమిక పపోషించాలని విజజ్ఞప్తిచేశారు. ఈ సమావేవంలో ఏడీఎంఎస్ స్థానిక సీనియర్ వినియోగదారులు గుర్నాదం ఆంజనేయులు, మొగిళి సుబ్బారావు, నాగూర్ వలి, కాలేషావలి, సీనియర్ జర్నలిస్ట్ బి.కృష్ణారెడ్డి, ఏ.కోటేశ్వరరావు, ఏడీఎంఎస్ ప్రతినిధులు సీనియర్ వినియోగదారులు నారాయణ స్వామి, రాందాస్ ,అంగల కుదిటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## భూమి పూజ శంఖుస్ధాపనలో ఎమ్మెల్యే టీజేఆర్

**నాగులుప్పలపాడు, ఆగస్టు 21, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని శ్రీరఘునాయక స్వామి ఆలయం రాజగోపురం ఐదు అంతస్తుల భవనం నిర్మాణంకు భూమి పూజ శంకుస్ా్థపన కార్యక్రమంలో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పాల్గొన్నారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వేదమంత్రాల నడుమ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే పీటలపై కూర్చుని క్రతువు నిర్వహించారు. ఆయన చేతుల మీదుగా అంగరంగ వైభవంగా శంకుస్థాపన మహోత్స్ర వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారెళ్ళ బంగారుబాబు, వైసీపీ మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.







# గంగమ్మ ఆలయంలో కరణం ప్రత్యేక పూజలు



**బల్లికురవ , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
మండలంలోని ఈర్లగంగమ్మ ఆలయంలో చీరాల వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మల్లాయపాలెం గ్రామములో శుభాకార్యములో పాల్గొనేందుకు వచ్చిన కరణం వెంకటేష్‌బాబును అమ్మవారి దేవస్థానానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇటీవల జరిగినచోరి విషయాన్నిపూజారి వీరాంజనేయులు, కరణం దృష్టికి తీసుకెళ్లాగా, అందుకు సంబంధించిన వివరాలను పూర్తిగాఅడిగి వెంకటేష్‌బాబుతెలుసుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం వెంకటేష్‌బాబుకు పూజారి తీర్ధప్రసాదాలు, హర్షతులతో ఆశ్వీరదించారు. ఆయన వెంట దేవినేని శ్రీనివాసరావు, గాయత్రి వేణు, అమరనేని భాస్కరరావు, బండారుపల్లిబాబు, గోరంట్లబాలకృష్ణ, కక్కెర బుజ్జిబాబు, జంద్రాజుపల్లి మాతయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, కందుల సాంబశివరావు, మందలపు ఉమామహేశ్వరరావు, గొట్టిపాటి ఏడుకొండలు, ఇన్నమూరి ఉమ, నిమ్మల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# వస్త్ర బహుకరణ వేడుకలలో కరణం బలరాం



**బల్లికురవ , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
బల్లికురవ మాజీ ఎంపిపి విజయలక్ష్మి రంగారావు, మనుమడు, మనుమరాలుకు వస్త్రాల బహుకరణ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యుడు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబులు హాజరై చిన్నారులు రాకేష్‌బాబు, లక్ష్మీ ప్రణతి లను ఆశ్వీరదించారు. వీరి వెంట అమరనేని హనుమంతరావు, అమరనేని భాస్కరరావు, ఏల్చూరు రవీంద్రబాబు, చల్లగుండ్ల కోటిస్వామి, జంద్రాజుపల్లి మాతయ్య, గొట్టిపాటి ఆదిబాబు, గాయత్రివేణు, ముత్తవరపు రమణయ్య, జంపాని రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

**- 23న ప్రకాశం పంతులు మనుమరాలుచే విజేతలకు బహుమతులు పంపిణీ**



**అద్దంకి , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
అద్దంకిలోని శ్రీ ఆంధ్రకేసరి ప్రకాశం మిత్రమండలి వారి ఆధ్వర్యంలో అజాది క అమృత్ మహోత్సవ్ 75వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని ఆదివారం 8,9,10,తరగతుల విద్యార్ధినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ పోటీ పరీక్ష స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో జరగుగా, గాడేపల్లి దివాకర్‌దత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, ఉబ్బా దేవపాలన, జె. ప్రతాప్ న్యాయమూర్తులుగా వ్యవహరించారు. ఈ వ్యాసరచన పోటీలలో విజేతలను సోమవారం ప్రకటించనున్నారు. మంగళవారం 23వ తేది స్థానిక శ్రీశ్రీనివాస ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ ప్రకాశం పంతులుగారి మనుమరాలుచే బహుమతుల కార్యక్రమం నిర్వహించనున్నట్లు మిత్రమండలి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఇలపావులూరి శేషతల్పసాయి, షేక్ మహ్మద్ రఫీ, ఊటుకూరి రామకోటేశ్వరరావులు తెలిపారు.

# టీడీపి నేత మృతి



**సంతమాగులూరు , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన టిడిపి నేత నక్కా చిన కోటిలింగం (55) ఆదివారం ఉదయం మృతి చెందారు. కుటుంబసభ్యుల వెల్లడించిన వివరాల ప్రకారం కోటిలింగంకు తెల్లజామున ఛాతిలో నొప్పిరావడంతో స్థానిక ఆర్ఎంపి సప్రదించి చికిత్స అందిస్తుండగా, ఆయన మృతి చెందారు. ఈయన టిడిపి మండల కార్యనిర్వహక కార్యవర్గ సభ్యులు, నక్కా పెద గాలియ్యకు సోదరుడు.

# ఉపాధ్యాయులపై ప్రభుత్వ కక్షసాధింపు చర్య తగదు

**- యు.టి.ఎఫ్. కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- ప్రారంభోత్సవ సభలో ప్రభుత్వ చర్యపై విమర్శ**



**కొరిశపాడు ,ఆగష్టు, 21 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపే లక్ష్యంగా పనిచేస్తుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం మేదరమెట్లలో ఐక్యఉపాధ్యాయ ఫేడరేషన్ కొరిశపాడు మండల శాఖ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరును, ఫెస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారానే నమోదు చేయాలని ఆదేశించడం రాష్ట్ర ప్రభుత్వ కక్షసాధింపు కాక ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. పి.ఆర్‌సి ఉద్యమం ప్రారంభమైన నాటినుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపుకు పాల్పడుతుందన్నారు. ఉపాధ్యాయులను పొమ్మనలేక పొగపెట్టినట్లు సెల్‌ఫోన్‌ల్లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఉదయం 9గంటలలోపు హాజరు నమోదు చేయాలని, ఒక నిముషం ఆలస్యమైన శెలవుగా, నమోదు చేయాలని ఆదేశాలు ఇవ్వడం, దుర్మార్గమైన చర్యఅని ఆయన విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.90లక్షలు ఉపాధ్యాయులు ప్రతి రోజు ఒకే సమయంలో యాప్‌ద్వారా హాజరు నమోదుకు ప్రయత్నిస్తే సాంకేతిక లోపం తల్తెదా, అని ఆయన ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో సెల్‌లుకు సిగ్నల్ అందడం సాధ్యమౌతుందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ 3,4,5 తరగతుల విలీనం పేరుతో ప్రాధమిక విద్యారంగాన్ని నిర్వీరం చేసి ప్రవేటు శక్తులకు అప్పగించే, కుట్ర చేస్తునట్లు ఉన్నదే తప్ప విద్యారంగానికి ఏమాత్రం ఈ చర్య మేలు చేయదని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుత విద్యారంగంలో ఉపాధ్యాయుల హాజరు విషయంలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు.

# మేదరమెట్లలలో ఆసుపత్రి ప్రారంభం

**- ఐసియు ప్రారంభించిన వైవి భద్రారెడ్డి**



**కొరిశపాడు , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
మండలంలోని మేదరమెట్లలో ఆదివారం డాక్టర్ బివి నారాయణ ఉలవల చే శ్రీప్రసన్నాంజనేయ మల్టీస్పెషలటీ హస్పటల్‌ను నెలకొల్పియారు. అందులో భాగంగా ఆసుపత్రిలోని ఐసియు విభాగాన్ని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోదరులు రాష్ట్ర వైసిపి నాయకులు అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ యర్రం వీర భద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవి భద్రారెడ్డికి ఆసుపత్రి వద్ద స్వాగతం పలికారు. ఆసుపత్రిలో వున్న వసతులను వైద్యసౌకర్యాలను డాక్టర్ భద్రారెడ్డికి వివరించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రారెడ్డి వెంట మణికేశ్వరం మాజీ సర్పంచ్ ఈదా శ్రీనివాసరెడ్డి, అద్దంకి ఎఎంసి వైస్ చైర్మన్ యర్రం రత్నారెడ్డి, మాజీ సర్పంచ్ జనతా సుబ్బారావు తదితరులు ఉన్నారు.



# వృద్ధుల పట్ల ప్రేమతో మెలగాలి



**చిన్నగంజాం, ఆగష్టు 21, ప్రభాతవార్త**
ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మండలంలోని వాల్మీకి వృద్ధుల సేవా సంఘం నందు ఆశ్రమ సెక్రటరీ ఏ.లక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్ నిర్మల్ వాలంటీర్ గోవిందు స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.లక్ష్మీ మాట్లాడుతూ 25సంవత్సరాలుగా వృద్ధులకు సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.వృద్ధులు తీసుకోవాల్సినజాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా సీహెచ్ పావని వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జి.సోమయ్య, వై.సుప్రియ, షేక్ రిహనా పాల్గొన్నారు.

## వధువును ఆశీర్వదించిన నియోజకవర్గ సమన్వయకర్త రావి రామనాధంబాబు



**చిన్నగంజాం, ఆగష్టు 21, ప్రభాతవార్త**
మున్నవారిపాలెం గ్రామ వైసీపీ కన్వీనర్ నల్లమోపు జయసింహారెడ్డి సోదరుడు మాజీ సర్పంచ్ అడ్వకేట్ నల్లమోపు రుద్ర ప్రతాప్‌రెడ్డి కుమార్తె సాద్విక్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి వివాహం సందర్భంగా వివాహ మహోత్సవానికి హాజరై వధువరులను ఆశీర్వదించిన పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త రావి రామనాధంబాబు, రాష్ట్ర కోఆపరేటీవ్ మార్కెటింగ్ సలహాదారులు బత్తులబ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అశోది బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, అక్కల రామకృష్ణారెడ్డి, కంది అంజిరెడ్డి, బక్క వెంకారెడ్డి, నల్లమోపు సుబ్బారెడ్డి, మునిరత్నం, సాంబశివరావులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పోలేరమ్మ దేవాలయాల ప్రారంభోత్సవం

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు**



**చిన్నగంజాం, ఆగష్టు 21, ప్రభాతవార్త**
మండలంలోని పెద్దగంజాం గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి నూతన దేవాలయాల ప్రారంభోత్సవం శని, ఆదివారం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాలు మూడు రోజుల పాటుఅంగరంగ వైభవంగా జరిగేలా ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం నిర్ణీత సమయంలో ప్రతిష్ఠింత విగ్రహాలకు అంకమ్మరెడ్డి దంపతులు, గ్రామస్తులు పూజలు నిర్వహించిప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ఇతర పూజాకార్యక్రమాలైన మహాగణపతి పూజ, హోమం, అంకురార్పణం, కలశారాధన, అగ్ని ప్రతిష్ఠ, స్థాపనము, ప్రాణప్రతిష్ఠాంగ హోమము, మహాపూర్ణాహుతి, పంచామృతాభిషేకం, అలంకారం, మహామంగళ హారతి తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయాల ప్రారంభోత్సవం సందర్భంగా 15వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు. ఆలయం సందర్శించుకున్న భక్తులకు కమిటీ సభ్యులు ఉచిత తీర్థప్రసాద వినియోగం కార్యక్రమం జరిగింది. ఆదివారం మధ్యాహ్నాం 10వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో గ్రామ కాపులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**అద్దంకి ,ఆగష్టు, 21 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11గంటలకు ముప్పవరం, 12గంటలకు తిమ్మాయపాలెం, 12.30లు గోవాడ, 1.00గంటలకు ఏల్చూరులో పర్యటిస్తారని తెలిపారు.

# పలుశుభకార్యాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





**అద్దంకి , ఆగష్టు, 21 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం నియోజకవర్గంలో పర్యటించి ఒక వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు పలు వివాహాలకు హాజరైయ్యారు. అద్దంకి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ మాలిక్, కుమార్తె వివాహానికి హాజరై నూతన వధువు ఆశ్వీరదించారు. కొటికలపూడి పంచాయతీ పరిధిలోని తిమ్మారెడ్డి పాలెంకుచెందిన నల్లూరి శ్రీనివాసరావు నూతన గృహ ప్రవేశ పాల్గొన్నారు. గుర్రం వారిపాలెంలో చల్లా హరిబాబు, గంగమ్మ దంపతుల కుమారుడు పున్నారావు, వివాహానికి హాజరై ఆయనను ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలిపారు. జె.పంగులూరు మండలం, రాంకూర్ గ్రామానికి చెందిన మిన్నెకంటి శ్రీనివాసరావు, శోభారాణి దంపతుల కుమారుడు వంశీకృష్ణ వివాహా సందర్భంగా ఆయనకు ఆశీస్సులు తెలియజేశారు. కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు, విజయలక్ష్మిల దంపతుల కుమారుడు హరీష్, జ్యోతి ప్రసన్నల వివాహా సందర్భంగా నూతన వధువరులను ఆశ్వీరదించారు. మేదరమెట్లలోని తమ్మవరం రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ ప్రసన్నాంజనేయ మల్టీస్పెషలిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై అత్యవసర చికిత్స విభాగాన్ని గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.





# పలువురిని పరామర్శించిన గొట్టిపాటి రవికుమార్





**అద్దంకి ,ఆగష్టు, 21 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం నియోజకవర్గంలో పర్యటించి పలు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన, ఆనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారి కుటుంబాలకు వెళ్లి పలువురిని పరామర్శించారు. అద్దంకి పట్టణంలో కాకానిపాలెంకు చెందిన కాకాని రాజారావు, మృతి చెందగా, వారి గృహానికి వెళ్లి వారి కుమారుడు కాకాని మహేంద్ర, వారి కుటుంబసభ్యులను కలసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జె.పంగులూరు మండలం రాంకూరు గ్రామాములో నీరిక్షణరావు ఇటీవల మృతిచెందగా, వారి గృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మేదరమెట్లలోని గాంధీనగర్ వాసి కోటపూరి నాగేశ్వరరావు కుటుంబానికి వెళ్లి, పరామర్శించారు. అద్దంకి మాజీ సర్పంచ్ కాకానిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొడ్డపాటి పెద హనుమయ్య ఆనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను వారి ఇంటికి వెళ్లి రవికుమార్ పరామర్శించి ఆరోగ్యవిషయాలను అడిగి తెలుసుకున్నారు.





# వివాహ వేడుకకు హాజరైన శిద్దా సుధీర్‌కుమార్

**ముండ్లమూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త**
ముండ్లమూరు గ్రామంలో జరిగిన బత్తిన సురేష్‌బాబు, శారద దంపతుల కుమార్తె సాయిప్రగతి గోపినాథ్ వివాహానికి పారిశ్రామికవేత్త, వైసీపీ యువనాయకులు శిద్దా సుధీర్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**సింగరాయకొండ, ఆగష్టు 21, ప్రభాతవార్త**
సింగరాయకొండ మండలంలోని పాకల గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయంలో ఆదివారం విగ్రమ ప్రతిష్ఠ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు సమేతంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపి వైసీపీ ఇంఛార్జి వరికూటి అశోక్‌బాబు, ఒంగోలు పార్లమెంటు వైద్యవిభాగం అధ్యక్షులు అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు నున్నా బ్రహ్మయ్య, రియాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి కూడా సాయిబాబాను దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.



## ఉపసర్పంచ్ సాయికిరణ్‌ను కలిసి జబర్దస్త్ ఆది

**పామూరు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



పామూరు మండల వైసీపీ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ దంపతులను ప్రముఖ హాస్యనటుడు, జబర్దస్త్ టీమ్ హైపర్ ఆది శనివారం రాత్రి కలిసి వివిధ విషయాలపై చర్చించారు. శనివారం నాడు సీఎస్‌పురం మండలంలోని ఆనికాలపల్లి ఒక ప్రత్యేక కార్యక్రమ ఈవెంట్‌లో హాజరయ్యాయని, అక్కడ చుట్టు పక్కల వారు సాయికిరణ్ గురించి గొప్పగా చెప్పుకుంటుండటం దృష్ట్యా ఒక్కసారి కలిసి వెళ్ళాలన్న ఉద్దేశంతో ఇంటికి వెళ్లి కలసి వెళ్ళాలన్నా ఉద్ద్శంతో వచ్చినట్లు చెప్పారు. ఆదితో పాటు జబర్దస్త్ పొట్టి నరేష్ సాయికిరణ్‌తో పాటు సతీమణివైష్ణమి, తల్లి మాజీ సర్పంచ్ యాదాల అనురాధను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా సాయికిరణ దంపతులు జబర్దస్త్ హైపర్ ఆదితో పాటు నరేష్‌కు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు.

## కేజీబీవీ అదనపు గదుల కోసం స్థల పరిశీలన

**పామూరు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలోని సీఎస్‌పురం రోడ్డులో గల కేజీబీవీ పాఠశాలకు మంజూరైన అదనపు తరగతుల కొరకు స్థల పరిశీలనను ఆదివారం నాడు మండల వైసీపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పరిశీలించారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ అభ్యర్ధన మేరకు కనిగిరి ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు, జిల్లా వైసీపీ బాధ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రత్యేక చొరువతో కేటాయించిన నిధులతో అదనపు తరగతులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు హుస్సేన్‌రెడ్డి పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల నందు ప్రభుత్వం అందిస్తున్న అనేక వసతులు, ప్రతినిత్యం విద్యార్థినులకు అందిస్తున్న భోజనంలో రాజీపడకుండా నాణ్యతాప్రమాణాలతో కూడిన మెనూను అందించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, 17వ వార్డు మెంబరు షేక్ కూటగుండ్ల నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కంభం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



అర్ధవీడు మండల బూత్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని నాయకులకు, కార్యకర్తలు పలు సూచనలు చేశారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులుయాదవ్, క్లస్టర్ ఇంఛార్జీ మారెడ్డి రంగారెడ్డి, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గిద్దలూరు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



గిద్దలూరులోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత విశ్వాసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. శ్రీ కృష్ణుని ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకీలో గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇస్తెమాలో పాల్గొన్న వక్ఫ్‌బోర్డు చైర్మెన్

**గిద్దలూరు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణం రాచర్ల రోడ్డులోని మక్కా మసీదులో ఆదివారం నిర్వహించిన ఇస్తిమాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్ ఖాదర్ బాషా పాల్గొన్నారు. ముస్లీం జమాయత్‌తో కలిసి ఆయన ఇస్తెమాలో పాల్గొని అనంతరం నమాజ్ చేశారు. చైర్మెన్ అబ్దుల్ ఖాదర్ బాషాను గిద్దలూరు నగర పంచాయితీ కో.ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి.. మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సయ్యద్ దర్వేష్, రఖీబ్, లతీఫ్‌ఖాన్, గుడిసె మహబూబ్‌బాషా, మదార్‌వలి బాషా, ఖాజా హుస్సేన్, నాగూర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన కొంగళవీడు రోడ్డులోని బిలాల్ మసీద్ అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేశారు.



# జన్మనిచ్చిన తల్లిదండ్రులను కంటికిరెప్పలా చూడాలనేదే మానవ ధర్మం

**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్**

**కనిగిరి రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

నవమాసాలు మోసి పెంచి పెద్దచేసిన జన్మనిచ్చిన తల్లిదండ్రులను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అది కనీస మానవ ధర్మం అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. ఆదివారం కనిగిరి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని కేఎస్ఎం ఎడ్యేకేషనల్ సొసైటీ, గుడ్‌హెల్ఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ గతంలో కుటుంబానికి చెందిన పెద్దవారిని గౌరవంగా చూసే వారని, వారి మాటలు కీలకంగా ఉండేవని అన్నారు వారికి సేవ చేయడం అనేది వారి తనయులకు మహాభాగ్యంగా చూసుకునే వారన్నారు. కుటుంబ పెద్ద తీసుకునే నిర్ణయాన్ని కుటుంబ సభ్యులందరూ కట్టుబడి ఉండేవారని అన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో చాలా వరకు మార్పు రావడం జరిగిందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను చూడటానికి వారి కుమారులకు చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ పరిస్థితులో చాలా మంది వయోవృద్దులు నిరాధరణకు గురవుతున్నారని అన్నారు. ఇది చాలా బాధను కలిగించే విషయంగా పరిగణించడం జరిగిందన్నారు. ఈ సమాజంలో మార్పు రావాలని, నవమాసాలు కనిపెంచిన తల్లిదండ్రులను కంటికిరెప్పలా చూడాల్సిన



ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృద్దుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెన్షన్ ఇస్తూ వారి మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వయోవృద్దులకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. వివిధ రకాల న్యాయ సలహాలు, సమాచారాన్ని సూచనలు ఇవ్వాడానికి జాతీయ హెల్త్ లైన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంలో వయోవృద్దులు హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వారికి వివిధ చట్టాలు అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్‌హెల్ఫ్ డైరక్టర్ రమేష్‌బాబు, పుప్పాల నరసింహారావు, లలితా స్టూడియో అధినేత శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్లపేటలో పదో తరగతి విద్యార్థులకు అభినందన సభ జరిగింది. పదో తరగతిలో గత సంవత్సరం గత సంవత్సరం మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షల్లో గణితంలో నూటికి నూరు మార్కులు సాధించిన సందీప్, అక్షయ, తరుణి, అనూషలకు గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ మురళి మెమోంటోలు, కాలేజీ బ్యాగ్స్ బహుకరించారు. అత్యధిక మార్కులు సాధించిన ఎర్రగుంట్ల సందీప్‌కు పాఠశాల పూర్వ విద్యార్థి మధుశ్యామ్ రూ.2వేలు, 559 మార్కులు సాధించిన అక్షయకు రూ.1500 లు, 555 మార్లుఉ సాధించిన మార్నేని వెంకటరమణకు వెయ్యి రూపాయలు పాఠశాల పూర్వ విద్యార్థి నుదురుపాటి మధుశ్యాం బహుకరించాడు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కే.రమాశ్రీ సైన్సులో అత్యధిక మార్కులు సాధించిన సందీప్‌కు వెయ్యి నూటపదహార్లు బహుకరించారు. సంజనకు రూ.500లు బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి అత్యధిక మార్కులు సాధించిన సందీప్‌కు వెయ్యి రూపాయలు బహుకరించారు. హిందీ ఉపాధ్యాయుడు షేక్ గౌష్, 90మార్కులు పైగా సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వందల రూపాయలు బహుకరించారు. అత్యధిక మార్కులు సాధించిన సందీప్ వెయ్యి రూపాయలు బహుకరించారు. అత్యధిక మార్కులు సాధించిన సందీప్‌కు తెలుగు ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు రూ.500లు బహుకరించారు. ఉపాధ్యాయుడు ముగ్గురు మెరిట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున రూ.1500



బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చలువాది పద్మావతి, సర్పంచ్ మానాల వెంకటరావు, ఎంపీటీసీ కొండారెడ్డి, ఉపాధ్యాయులు పూజల రమణయ్య, పాలువాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 24న మాక్ వెబ్ కౌన్సెలింగ్


**ఒంగోలు సిటి, ఆగస్టు 21, ప్రభాతవార్త**




ఎంసెట్ వెబ్ కౌన్సిలింగ్‌కి హాజరు కానున్న మెడికల్ స్టూడెంట్స్ కోసం బ్రిలియంట్ కంప్యూటర్స్ వారు ఈనెల 24వ తేదీన బుధవారం ఉదయం 9గం.లకు నుంచి సాయంత్రం 6గం.ల వరకు ఒంగోలులోని గుంటూరు రోడ్డులో గల ఏ1 ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక మాక్ కౌన్సిలింగ ఫ్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు బ్రిలియంట్ సంస్థల అధినేత డాక్టర్ న్యామత్ ఆదివారం తమ సంస్థలో జరిగిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. భారీ ఎత్తున నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రముఖ యూనివర్సిటీల నుండి ప్రొఫెసర్లు వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపాల్స్, చైర్మన్‌లు పాల్గొని, స్టూడెంట్స్ కెరీర్ గైడెన్స్‌కి అవసరమైన అమూల్యమైన విషయాలపై అవగాహన కలిగిస్తారని తెలిపారు. అంతేకాకుండా దేశంలో పేరెన్నికగన్న ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు తమ విద్యాంస్థల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని, వాటి ద్వారా స్టూడెంట్స్‌కి కావాల్సిన సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. సదస్సుకు హాజరయ్యే స్టూడెంట్స్‌కి అవసరమైన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత 18 సంవత్సరాలుగా ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని, వేలాది మంది స్టూడెంట్స్ ఈ సదావకాశాన్ని వినియోగించుకుని ఉన్నత చదువులు చదువుతూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. 24వ తేదీన నిర్వహించబోయే ఈ ఫెయిర్‌లో పాల్గొనదలచిన స్టూడెంట్స్ ఫ్రీ లాప్ టాప్ లక్కీ డిప్ కూపన్‌ల కోసం బస్సు వసతి కోసం ఎంట్రీ పాస్‌ల కోసం అంజయ్య రోడ్డులోని తమ ఇనిస్టిట్యూట్ నందు సంప్రదించాలని తెలిపారు. ప్రవేశం ఉచితమన్నారు. వచ్చేనెల 9వ తేదీన భారీ ఎత్తున జాబ్ మేళా నిర్వహించబోతున్నామని, ఈ మేళాలో 100 కంపెనీలు పాల్గొంటున్నాయని, డిగ్రీ, బీటెక్ పాసైన నిరద్యోగ గ్రాడ్యుయేట్స్ అందరూ పాల్గొనవచ్చిని, పాల్గొనదలచిన వారు 24వ తేదీన ఫెయిర్‌కి హాజరై అక్కడ దీనికోసం ఏర్పాటు చేసిన స్టాల్‌లో పేర్లు నమోదు చేయించుకొంటే అలాంటి వారికి అదే రోజు సాయంత్రం 3గం.ల నుండి 6గం.ల వరకు ప్రముఖ ఇంటర్నేషనల్ ట్రైనర్లచేత ఫ్రీ గా ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. ఈ సదవకాశాలు వినియోగించుకునేందుకు అందరూ సదస్సులో పాల్గొని సదస్సును విజయవంతంగా చేయాలని, ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న సంస్థ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ తోహారా, కోర్స్‌కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరక్టర్ అక్విల్, ఈవెంట్ మేనేజర్ ఖాన్ కోరారు.

## వైభవంగా శ్రీసత్యసాయిబాబా విగ్రహ ప్రతిష్టామహోత్సవం

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21,ప్రభాతవార్త**



స్థానిక మంగమూరు రోడ్డులోని సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా విగ్రహ ప్రతిష్టామహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా వేడుకలు నిర్వహించగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## జగన్ పాలనలో

# సారాయి కేసులకున్న విలువ ఎస్సీ,ఎస్టీ యాక్ట్‌కు లేదు

**- సామాజిక న్యాయానికి చాపచుట్టిన జగన్**

**టంగుటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

జగన్‌రెడ్డిపాలనలో సారాయి కేసులకున్న విలువ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్‌కు లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టంగుటూరు వచ్చిన నాగేంద్ర విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్, దళితుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని నీరుగార్చారన్నారు. బీహార్ రాష్ట్రంలో కుటుంబ తగాదాల నేపథ్యం గల ఆర్నేష్‌కుమార్ వర్సెస్ బీహార్ కేసులో 7 సంవత్సరాల లోపు శిక్ష పడే కేసులకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అడ్డం పెట్టుకుని జగన్‌ప్రభుత్వంఎస్సీ,ఎస్టీ కేసుల్లో అగ్రకుల నిందితులకు స్టేషన్ బెయిల్ ఇస్తుందని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి ఆదాయ వనరైన మద్యం అమ్మకాలపై, సారాయి ప్రభావం పడకుండా సారాయి సీసాలు కలిగి ఉన్నా, సారాయి కాసినా గతంలో ఉన్న 2 నెలల జైలు శిక్షను 8 సంవత్సరాలకు జగన్‌ప్రభుత్వం పెంచిందన్నారు. ఓట్లేసి గెలిపించిన దళితుల మానప్రాణాల కన్నా, సారాయి సీసాకే జగన్‌ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జగన్‌ప్రభుత్వంలో దళితులపై ఆర్థిక అణిచివేత కొనసాగుతుందని, ఇందులో భాగంగానే 27 సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జగన్ మూడేళ్ల పాలనలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణాన్ని కూడా ఎస్సీలకు ఇవ్వలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు 60కి పైగా ఆర్పోరేషన్లు ఏర్పాటు చేసిన జగన్ ప్రభుత్వం కమ్మ, రెడ్డి,కాపు, బ్రాహ్మణ, వైశ్య కార్పోరేషన్లకు మాత్రమే వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు నవరత్నాల ద్వారా ఇస్తున్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న చేయూత పథకాల ద్వారా వచ్చే అరకొర లబ్దితో కడుపు నింపుకోమని



జగన్ చెబుతున్నారని ఎద్దేవ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు స్వయం ఉపాధి పొంది ఆత్మగౌరవంతో జీవించటాన్ని జగన్ ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. ట్రాక్టర్ నడుపు పదివేలు ఇస్తా, ఆటో తోలు పదివేలు ఇస్తా, టాక్సి తిప్పుకో పదివేలు ఇస్తా అంటున్న జగన్‌కు, ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ట్రాక్టర్లు ఆటోలు , కార్లు ఇవ్వడానికి మనసు రావడం లేదన్నారు. కూలోడు కూలోడిగానే ఉండాలన్నదే అగ్రకుల, భూస్వాముల, పెట్టుబడి దారుల మనస్తత్వం అన్నారు. దళితులకు తాను మేనమామ అని చెప్పుకుంటున్న జగన్ ఆచరణ అగ్రకుల భూస్వామ్య పెట్టుబడి దారీ ఆర్ఎస్ఎస్ విధానాలకు అద్దం పడుతుందని, అందుకే దళిత బహుజనులను ఆర్థికంగా అణిచివేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో సామాజిక న్యాయం లేదని తెలుసుకునన జగన్, లేని సామాజిక న్యాయానికి మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావును సలహాదారుగా నియమించారన్నారు. జగన్‌ప్రభుత్వం, తమ పాలనలో సామాజిక న్యాయం ఉందనిపించడం కోసం జూపూడి పాత్రను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జెన్రాజుపల్లి ఒజనేయులు, కొమ్ము సుజన్ మాదిగ, పొటికలపూడి జయరాం, ఇత్తడి కన్నాలు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ లైఫ్ కేర్ పాలిక్లినిక్‌ను సందర్శించిన రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని శ్రీబాలాజీ లైఫ్ కేర్ పాలి క్లినిక్ సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు. ప్రజలకు వారు అందిస్తున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహ్వానం అందించిన వెంటనే స్పందించి తమ లైఫ్‌కేర్ పాలిక్లినిక్‌ను సందర్శించిన సత్య నారాయణరెడ్డికి క్లినిక్ మేనేజర్ ఎం.శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పి.రత్నాకర్ అన్న పి.కరుణాకర్ కుమారుడు అవినాష్, హర్షితల వివాహ వేడుక ఆదివారం హైదరాబాద్‌లో కన్నుల పండుగగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర నాయకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రులు మంత్రి బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పి.రత్నాకర్, కదిరి బాలకృష్ణ, ఎమ్మెల్యేలు కే.కన్నబాబు, మద్దిశెట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జోగేశ్వరరావు మృతికి నివాళ్లులర్పించిన వైసీపీ శ్రేణులు

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బత్తుల జోగేశ్వరరావు మృతదేహాన్ని నివాళ్లులర్పించిన వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ రమణారెడ్డి, నాయకులు ఉన్నారు.

## సియం సభ విజయవంతానికి పోస్టర్ ఆవిష్కరణ

**నాగులుప్పలపాడు, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ఈనెల 24వ తేదీన చీమకుర్తిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నాగులుప్పలపాడు మండల వైసీపీ శ్రేణులు ఆదివారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మట్టిగుంట గ్రామ సర్పంచ్ పాలేరు అనిల్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, బాపట్ల పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ బంగారుబాబులు ఉన్నారు.

## సంగని వారి వివాహ వేడుకల్లో డాక్టర్ ముక్కు ఉగ్ర

**కనిగిరి రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



కనిగిరి మండలం మండాదివారిపాలెంలో ఆదివారం జరిగిన సంగని వారి వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వధూవరులను ఆయురారోగ్యా ఐశ్వర్యాభివృద్ధితో నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శంకవరంలో జరుగూ సన్నపల్లి కృష్ణారెడ్డి వారి గృహప్రవేశ వేడుకల్లో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులు బేరి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, బజాజ్ ఓబులరెడ్డి, చెంచిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, కమ్మనేని శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలిసిన కదిరి బ్రదర్స్

**కనిగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారది ప్రముఖ పారిశ్రామిక వేత్త కదిరి బాలకృష్ణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



